క్లుప్తంగా

బొత్స, ఆడారిని ఆశీర్వదించండి



అజంతాపార్క్‌లో ప్రచారం చేస్తున్న బెహరా భాస్కరరావు

గోపాలపట్నం: ప్రజల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై, పశ్చిమ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్‌పై అమితమైన విశ్వాసం ఉందని జీవీఎంసీ కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు తెలిపారు. ఈ మేరకు 92వ వార్డు అజంతా పార్క్, గోపాలపట్నం వుడాలేఅవుట్ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీని గెలిపించాలని కోరారు.

వైఎస్సార్‌సీపీ విస్తృత ప్రచారం



ప్రజలతో మాట్లాడుతున్న పిల్లా రమాకుమారి

మల్కాపురం: వైఎస్సార్‌సీపీ విశాఖపశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌ను ఆశీర్వదించి గెలిపించాలని యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి ప్రజలను అభ్యర్థించారు. 59వ వార్డు హిమచల్‌నగర్ మసీద్ ఏరియాలో వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణశ్రీయాదవ్ ఆధ్వర్యంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పిల్లా రమాకుమారి, ఇండ్రస్ట్రియల్ ఏరియా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు పుర్రె సురేష్‌యాదవ్‌లు పాల్గొని మసీద్ ఏరియాలో ఆడారి గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. వార్డు పార్టీ అధ్యక్షుడు రేవళ్ల సత్యనారాయణ, అమరావతి, పెంటారావు పాల్గొన్నారు.

మాట తప్పే తత్వం నాది కాదు



సమావేశంలో పాల్గొన్న 60వ వార్డు ప్రజలు



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఆడారి ఆనంద్‌కుమార్

- వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్
- 60వ వార్డు ప్రజలతో ఆత్మీయ సమావేశం

మల్కాపురం : మాట ఇస్తే కట్టుబడి ఉంటా..ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఇచ్చిన మాట నిలబెట్టుకునే తత్వం నాది..ప్రజలను మోసం చేయడం చేతకాదు.. రాజకీయాలు శాశ్వతం కావు..మన వ్యక్తిత్వమే ప్రజల మదిలో చిరస్థాయిగా నిలుపుతోందని వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. జీవీఎంసీ 60వ వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్ ఆధ్వర్యంలో నక్కవానిపాలెం పార్టీ క్యాంప్ కార్యాలయంలో గురువారం 60వ వార్డు ప్రాంతవాసులతో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథిగా పాల్గొన్న ఆడారి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ 19 నెలల నుంచి మీలో ఒకడిగా..మీ కుటుంబ సభ్యుడిగా ఉన్నా...ఇంతలా ఆదరిస్తున్న మీ రుణం తీర్చుకోలేనిది..చాలా ఆనందంగా ఉంది..ఎమ్మెల్యే గెలిచి మీకు సేవ చేసే అవకాశం రావాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. ప్రజల కష్టనష్టాల్లో అండగా నిలబడ్డానని.. నియోజకవర్గ ఎమ్మెల్యే ఉన్న వ్యక్తి ఈ ఐదేళ్లు ఎక్కడున్నాడో తెలియదన్నారు. ఎన్నికలు రాగానే ఓట్లు కోసం మళ్లీ నియోజకవర్గంలో తిరుగుతున్నాడు.. అటువంటి వారికి వచ్చే ఎన్నికల్లో ఓటు బుద్ధి చెప్పండి అని పిలుపునిచ్చారు.తాను గెలిచిన మరుక్షణం వార్డు పరిధిలో పెండింగ్ సమస్యలన్నీ పరిష్కరిస్తానని ఆడారి ఆనంద్ కుమార్ హామీ ఇచ్చారు. పశ్చిమ ఎన్నికల పరిశీలికులు పీలా ఉమారాణి, 60వ వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డికి ఎంతటి ప్రజాదరణ ఉందో పశ్చిమ నియోజకవర్గంలో ఆడారి ఆనంద్‌కుమార్‌కు అంతే ఆదరణ ఉందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడే నైజం ఆనంద్‌కుమార్‌దన్నారు. కార్యకర్తలకు, ప్రజలకు పార్టీలకతీతంగా కష్టం వస్తే సాయం చేసే మనసున్న నేత ఆడారి ఆనంద్ కుమార్ అని పేర్కొన్నారు. అటువంటి సేవా గుణం ఉన్న వ్యక్తికి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే నియోజకవర్గం విశేషంగా అభివృద్ధి చెందుతుందని, ప్రజలకు మేలు చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో వార్డు పార్టీ అధ్యక్షుడు ఆడారి హరీష్, వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు అనీల్‌కుమార్, మండల క్లస్టర్ అధ్యక్షుడు అంగ రామ్‌ప్రసాద్, జేసీఎస్ కన్వీనర్ పిల్లా కన్నబాబు, పార్టీ వార్డు ఇన్‌చార్జ్ జీవీఎల్ నరేష్, గుంట సుందర్‌రావు, హనుమంతరావు, పత్నిరావు, పూండి మల్వేశర్వరావు పాల్గొన్నారు.

నేడు ఆడారి నామినేషన్

గోపాలపట్నం: వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ నేపథ్యంలో అట్టహాసంగా నామినేషన్ ప్రక్రియ నిర్వహించేందుకు పార్టీ నేతలు సిద్ధమవుతున్నారు. ఆడారి వెంట భారీగా పార్టీ శ్రేణులు తరలివచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. తామంతా సిద్ధమంటూ కార్యకర్తలు ఉత్సాహం చూపుతున్నారు. శుక్రవారం ఉదయం గోపాలపట్నం నూకాలమ్మ ఆలయంలో ఆడారి ఆనంద్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పెట్రోల్ బంకు మీదుగా ఎన్ఏడీ కరాసా బంగారమ్మ, దుర్గాలమ్మ ఆలయంలో అమ్మవార్లను దర్శించుకుని కంచరపాలెం మీదుగా ర్యాలీగా వెళతారు. జ్ఞానాపురం ఎర్నిమాంబ ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తారు. అక్కడి నుంచి జోన్-5 కార్యాలయంలో ఉన్న ఆర్ఓ కార్యాలయానికి చేరుకుని ఉదయం 11.30 గంటలకు నామినేషన్ దాఖలు చేస్తారు.

8 మంది వలంటీర్ల రాజీనామా

మల్కాపురం: జీవీఎంసీ 58వ వార్డు ములగాడ సచివాలయం పరిధిలో పనిచేస్తున్న 8మంది వార్డు వలంటర్లీ గురువారం రాజీనామాలు చేశారు. రాజీనామా పత్రాలను అడ్మిన్‌కు అందజేశారు. కర్రి నాగజ్యోతి, నీలాపు అరుణ,వై.మౌనిక, పిలక హేమలత, రోహిణి, స్వాతి, చిన్నమ్మలు, అరుణలు రాజీనామాలు చేసినవారిలో ఉన్నారు.

సెల్లార్‌లో పడి వ్యక్తి మృతి

గోపాలపట్నం: మద్యం మత్తులో ఎన్ఏడీ జంక్షన్ సమీప నిరుపయోగంగా ఉన్న ఒక భవనం సెల్లార్‌లో పడి రాజాన శ్రీను మృతి చెందాడు. స్థానికులు, ఎయిర్‌పోర్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కంచరపాలెం ఇందిరానగర్‌కు చెందిన రాజాన శ్రీను ఆటో నడుపుతూ జీవనం సాగిస్తుంటాడు. బుధవారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లిన శ్రీను సాయంత్రం నాలుగు గంటల వరకు ఫోన్‌లో అందుబాటులో ఉన్నాడు.తరువాత ఫోన్ స్విచ్ ఆఫ్ అయింది. గురువారం వాకింగ్‌వెళ్లిన సెల్లర్‌లో రాళ్ల మధ్య పడి ఉన్న వ్యక్తిని చూసి పోలీసులకు సమాచారమందించారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకుని 108కి సమాచారమందించారు. వాళ్లు పరీక్షలు నిర్వహించగా అప్పటికే మృతి చెందినట్టు నిర్ధారించారు. దీంతో కుటుంబ సభ్యులకు సమాచారమందించారు. మృతునికి భార్య నాగమ ణి, కుమార్తె భాను ఉన్నారు. నాగమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జగన్‌మోహన్‌రెడ్డితోనే కార్మికులకు న్యాయం



ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఆనంద్

మల్కాపురం: స్థానిక పరిశ్రమల్లో నిరుద్యోగులకు 70 శాతం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ అని పార్టీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ పేర్కొన్నారు. వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు అనీల్‌కుమార్ ఆధ్వర్యంలో 59వ వార్డు నక్కవానిపాలెం పార్టీ క్యాంప్ కార్యాలయంలో ట్రేడ్ యూనియన్ కార్మికులు,యూనియన్ ప్రతినిధుల ఆత్మీయ సమావేశాన్ని గురువారం సాయింత్రం నిర్వహించారు. 60వ వార్డు కార్పొరేటర్ పి.వి.సురేష్ సభాఅధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆడారి ఆనంద్‌కుమార్ అతిథిగా పాల్గొన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, పశ్చిమ ఎన్నికల పరిశీలకులు ఎస్ఏ రెహ్మాన్, పీలా ఉమారాణి, మండల క్లస్టర్ అధ్యక్షుడు అంగ రామ్‌ప్రసాద్, వార్డు పార్టీ అధ్యక్షుడు ఆడారి హరీష్, జేసీఎస్ కన్వీనర్ పిల్లా కన్నబాబు, నరేష్, వ్యవసాయ మార్కెటింగ్ బోర్డు డైరెక్టర్ చుక్క వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి... గెలిపించండి

- వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్
- 58వ వార్డు వార్డులో డోర్ టూ డోర్ ప్రచారం



ఆనంద్‌కుమార్‌ను ఘనంగా స్వాగతిస్తున్న ప్రజలు

మల్కాపురం : తన కుటుంబం మొత్తం ప్రజలతో మమేకమైందని, మీ ఆశీస్సులు తనపై ఉండాలని వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తాను అందరివాడినని, 19 నెలల కాలంలో మీ మనిషిలో ఎన్నో అభివృద్ధి పనులు చేశానని, కష్టాల్లో ఉన్నవారిని ఆదుకున్నానని గుర్తు చేశారు. జీవీఎంసీ 58వ వార్డు ఉప్పరకాలనీ పరిధిలో వార్డు కార్పొరేటర్ గులిగిందల లావణ్య, వార్డు పార్టీ అధ్యక్షుడు దాట్ల శ్రీనివాస్‌రాజుల ఆధ్వర్యంలో గురువారం డోర్ టూ డోర్ ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆడారి ఆనంద్‌కుమార్‌కు ఆ ప్రాంత మహిళలు, కార్యకర్తలు, అభిమానులు బ్రహ్మరథం పట్టారు. పూల వర్షం కురిపించి, అడుగడుగునా హారతులు పట్టి స్వాగతించారు. ఈ సందర్భంగా ఆడారి ఆనంద్ కుమార్‌మాట్లాడుతూ జగనన్న తనకు ఆదర్శమని, పేదలపట్ల ఆయనకున్న సేవాగుణం అలవర్చుకున్నానని చెప్పారు. ఆయన బాటలోనే పేదలకు సేవ చేస్తున్నానని తెలిపారు. పార్టీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్తగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి వార్డులో సుమారు రూ.30 కోట్ల మేర వివిధ అభివృద్ధి పనులను చేపట్టానని గుర్తు చేశారు. నిరుద్యోగ యువతకు జాబ్ మేళా నిర్వహించి సుమారు రెండు వేల మందికి ఉపాధి అవకాశాలను కల్పించానన్నారు. నమ్ముకున్న వారికి న్యాయం చెయ్యడం తప్పా, మోసం చెయ్యడం తనకు చేతకాదన్నారు. వచ్చే ఎన్నికల్లో తనను ఆశీర్వదించి, ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ నాయకుడు గులిగిందల కృష్ణ, మండల క్లస్టర్ అధ్యక్షుడు అంగ రామ్‌ప్రసాద్, జేసీఎస్ కన్వీనర్ పిల్లా కన్నబాబు, నాయుకులు గొందేశి సత్యనారాయణరెడ్డి, తోనంగి వెంకటరమణియాదవ్, చుక్కావరలక్ష్మి, ఎదుర రాజు, ధర్మాల వేణుగోపాల్‌రెడ్డి, బర్రి సంతోష్, బర్రి సూర్యప్రకాష్, సాల్మన్‌రాజు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ, జనసేన నేతలు



పార్టీలో చేరిన మిశ్రాకు కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఆడారి ఆనంద్‌కుమార్



పార్టీలో చేరిన వారితో ఆడారి ఆనంద్‌కుమార్

మల్కాపురం: జీవీఎంసీ 40వ వార్డు ఏకేసీకాలనీ ప్రాంతానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు గణేష్ మిశ్రా వైఎస్సార్‌సీపీలో చేరారు. నక్కవానిపాలెంలోని పార్టీ క్యాంప్ కార్యాలయంలో పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. మిశ్రా మాట్లాడుతూ టీడీపీ స్థాపించిన నాటి నుంచి ఆ పార్టీలో ఉన్నానని, పార్టీ నమ్ముకుని పని చేసే తనలాంటి సీనియర్ నాయకులకు అక్కడ గుర్తింపు లేదన్నారు. అందుకే వైఎస్సార్‌సీపీలో చేరినట్టు చెప్పారు. 40వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ పిల్లా కన్నబాబు, పార్టీ నాయకులు పత్నిరావు, బాలకృష్ణ, వర్మ పాల్గొన్నారు. చైతన్యనగర్ ప్రాంతానికి చెందిన టీడీపీ నాయకుడు గొర్లి నాయుడు గురువారం వైఎస్సార్‌సీపీ పార్టీలో చేరారు. చైతన్యనగర్,హిమచల్‌నగర్ ప్రాంతాలకు చెందిన తన అనుచరులు (టీడీపీ, జనసేన) సుమారు వందమంది పార్టీలో చేరారు. వీరిని వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ స్వాగతించారు.

మహిళలతో మమేకం



గౌరీనగర్‌లో ఓట్లు అభ్యర్థిస్తున్న ఆడారి మాలతి

కంచరపాలెం: జీవీఎంసీ 56వ వార్డు కంచరపాలెం పరిధి గౌరీనగర్, గోకుల్‌నగర్, మళ్ల సూరివీధి, దుర్గానగర్ ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌లకు మద్దతుగా గురువారం ఆడారి ఆనంద్‌కుమార్ సతీమణి ఆడారి మాలతి, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకురాలు పేడాడ రమణికుమారి, బుద్దా సుజాత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటా ప్రచారంలో భాగంగా ప్రజలతో కొంత సేపు ముచ్చటించారు. వార్డు అధ్యక్షుడు ఆడారి శ్రీనువాసరావు, క్లస్టర్ ఇన్‌చార్జ్ పల్లా ఎర్నికుమార్ యాదవ్, సాయిలత, శశికుమార్, శేషు పాల్గొన్నారు.